విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల గురువారం 15 ఆగస్టు 2024 పేజీలు : 4 వేల : 2.00


అంతర్జాతీయ శాంతిభద్రతల నిర్వహణ అంశంపై

## ఐరాస భద్రతా మండలిలో ఉన్నతస్థాయి చర్చ



**మన వార్త** ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సవాళ్లను పరిష్కరించాలంటే ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో సంస్కరణలు అవసరమని భారత్ పునరుద్ఘాటించింది. ఈసందర్భంగా న్యూదిల్లీకి శాశ్వత సభ్యత్వం కల్పించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పింది. భద్రతా మండలిని విస్తరించాలని, అందులో ఆఫ్రికా, ఆసియా–పసిఫిక్ దేశాలకు సభ్యత్వం కల్పించాలని సూచించింది. అయితే, దీన్ని చైనా, పాకిస్థాన్ లు వ్యతిరేకించాయి. అంతర్జాతీయ శాంతిభద్రతల నిర్వహణ అంశంపై ఐరాస భద్రతా మండలిలో ఉన్నతస్థాయి చర్చ జరిగింది. ఇందులో జీ4 (భారత్, బ్రెజిల్, జపాన్, జర్మనీ) దేశాల తరఫున భారత ప్రతినిధి ఆర్.రవీంద్ర కీలక ప్రసంగం చేశారు. "ఐరాస భద్రతా మండలి ని 15 నుంచి 25–26కు పెంచాలి. మరో ఆరు శాశ్వత సభ్య దేశాలు, నాలుగు లేదా ఐదు తాత్కాలిక సభ్య దేశాలను మండలిలో చేర్చాలి. శాశ్వత సభ్యులుగా కొత్తగా చేర్చే ఆరింటిలో రెండు ఆఫ్రికా దేశాలు, మరో రెండు ఆసియా–పసిఫిక్ దేశాలు ఉండాలి. లాటిన్ అమెరికా/కరేబియా నుంచి ఒకటి.. పశ్చిమ యూరోపియన్ ప్రాంతం నుంచి ఒక దేశానికి శాశ్వత ప్రాతినిధ్యం కల్పించాలి. కొత్తగా చేర్చే శాశ్వత సభ్యులకు కూడా వీటో లాంటి అధికారాలు కల్పించాలి" అని రవీంద్ర సూచనలు చేశారు."ఐరాస భద్రతా మండలి చర్చల అజెండాలో 70శాతం ఆఫ్రికా దేశాల కోసమే ఉంటాయి. కానీ, మండలిలో దానికి శాశ్వత గళం వినిపించే అవకాశం లేకపోవడం విచారకరం. జీ20 లాంటి గ్రూప్‌ల్లోనూ ఆఫ్రికా యూనియన్‌కు పూర్తి సభ్యత్వం కల్పించాం. కానీ, ఐరాసలో ప్రాతినిధ్యం లేదు" అని ఆయన గుర్తుచేశారు. మండలికి సంస్కరణలు చేయకపోతే ఈ అంతర్జాతీయ సంస్థ ఉద్దేశాలు సఫలీకృతం కాబోవని అన్నారు. అయితే, భారత్ వ్యాఖ్యలతో పాక్, చైనా విభేదించాయి. "ఆఫ్రికాను ప్రత్యేకంగా పరిగణించాల్సిన అవసరం ఉంది. మండలిలో దానికి దీర్ఘకాల సభ్యత్వం ఇవ్వాలి. అయితే, అందుకోసం భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాల సంఖ్యను పెంచాల్సిన అవసరం లేదు" అంటూ ఐరాసకు పాక్ శాశ్వత ప్రతినిధి మునీర్ అక్రమ్ అక్కసు వెళ్లగక్కారు. అటు చైనా ప్రతినిధి ఫు కాంగ్ మాట్లాడుతూ.. "కొన్ని దేశాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మండలి విస్తరణ అంశాన్ని తెరపైకి తెస్తున్నాయి" అంటూ న్యూదిల్లీపై పరోక్షంగా నోరుపారేసుకున్నారు. ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా భద్రతా మండలి ఏర్పడి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయింది. 53 దేశాలతో ప్రారంభమైన ఐరాసలో ఇప్పుడు సభ్యదేశాల సంఖ్య 193కు చేరింది. ఇన్నేళ్లలో భద్రతా మండలిని ఒకే ఒక్కసారి 1965లో విస్తరించారు. దాంతో మండలి సభ్యదేశాల సంఖ్య 15కు చేరింది. ఇందులో వీటో అధికారం కలిగిన శాశ్వత సభ్యదేశాలుగా అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్‌లే నేటికీ కొనసాగుతున్నాయి. మిగతా 10 తాత్కాలిక సభ్య దేశాలు రొటేషన్ పద్ధతిపై మారుతుంటాయి.






## ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా అటాక్ చేసే ప్రమాదం




**మన వార్త** ఇరాన్ లేదా దాని మద్దతు సంస్థ లు ఇజ్రాయెల్‌పై ఏ క్షణమైనా అటాక్ చేసే ప్రమాదం ఉందని అమెరికా హెచ్చరించింది. ఈ వారంలో దాడి జరిగే అవకాశాలు ఎక్కువని ఇంటెలిజెన్స్ శాఖ నివేదికలో పేర్కొందని వైట్ హౌస్ ప్రతినిధి జాన్ ఎఫ్ కిర్బీ తెలిపారు. హమాస్ చీఫ్ హనియా, హిజ్బుల్లా కమాండర్ ఫువాద్?ను ఇజ్రాయెల్ చంపేసింది. ఈ హత్యలకు ఇజ్రాయెల్?పై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చరించింది. ఇజ్రాయెల్?పై ఇరాన్ ఎప్పుడైనా దాడి చేయవచ్చనే అంచనాలతో మిడిల్ ఈస్ట్ నివురుగప్పిన నిప్పులా ఉంది. ఈ నేపథ్యంలో అమెరికా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ నేతలు కలసి ఇజ్రాయెల్?పై దాడి చేయవద్దని.. ఓర్పు వహించాలని ఇరాన్?ను కోరారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపికలో వర్గపోరు...!

**మన వార్త** కాంగ్రెస్‌లో మరో కొత్త రగడ మొదలైంది. యూత్ కాంగ్రెస్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడి నియామకానికి పోటాపోటీ రాజకీయం నడుస్తున్నది. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉండటంతో ఆ పోస్టుకు ప్రాధాన్యం పెరిగింది. ఇటు రాష్ట్ర స్థాయిలో, అటు జిల్లా స్థాయిలో నేతలను పార్టీ నేతలు రెండు వర్గాలుగా చీల్చినట్టు చర్చ జరుగుతున్నది. గతంలో రాష్ట్రస్థాయి నేతల నిర్ణయంతో అధ్యక్షుల ఎంపిక పూర్తికాగా ఇప్పుడు పలువురు నేతలు ఏకంగా ఢిల్లీ స్థాయిలో పైరవీలు చేస్తున్నట్టు ప్రచారం. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఇటీవల శాట్ చైర్మన్‌గా నియమితులయ్యారు. దీంతో తన అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. దీంతో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి ఎంపికు కాంగ్రెస్ చర్యలు చేపట్టింది. యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ బంధువు పొన్నం తరుణ్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కూతురు ఆంక్షారెడ్డి, ఎల్బీనగర్ కాంగ్రెస్ నేత జక్కిడి ప్రభాకర్‌రెడ్డి కుమారుడు శివచరణ్‌రెడ్డి తదితరులు పోటీలో నిలిచారు. వీరితోపాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, సామ్రాట్ వంశీ, దీపక్ ప్రగ్య కూడా పోటీ పడుతున్నారు. ఈ పదవికి పలువురు సీనియర్ నేతల వారసులు, అనుయాయులు రంగంలోకి దిగడంతో తీవ్ర పోటీ నెలకొన్నది. ఎవరికి వారు తమ అనుయాయులను అధ్యక్షుడిగా చేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. కొందరు ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నారు. ఇందులో భాగంగానే సీనియర్ నేతలు కూడా రెండుగా చీలినట్టు తెలిసింది. జిల్లాల్లో అయితే ఎమ్మెల్యేలు, మంత్రుల మధ్య ఈ అంశం చిచ్చుపెట్టినట్టు తెలుస్తున్నది. కీలక నేతల మధ్య కూడా వైరం నడుస్తున్నది. పీసీసీకి త్వరలోనే కొత్త అధ్యక్షుడిని కాంగ్రెస్ అధిష్టానం నియమించనున్నది. ఈ నేపథ్యంలో వచ్చే కొత్త అధ్యక్షుడు వారికి నచ్చిన వారిని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమిస్తారనే ప్రచారమూ జరుగుతున్నది.

## ఉప్పు, చక్కెరలో మైక్రోప్లాస్టిక్స్...



**మన వార్త** సాధారణంగా అందరి వంటింట్లో ఉప్పు, చక్కెర అనేది కామన్‌గా ఉంటుంది. చక్కెర అయితే టీ, కాఫీ ఎక్కువగా తాగే వాళ్ల ఇంట్లో ఉంటుంది. ఈ అలవాటు లేనివాళ్ల దగ్గర చక్కెర ఉండటం అరుదు. ఆరోగ్య రీత్యా కొందరు ఈమధ్య ఎక్కువగా బెల్లం వాడుతున్నారు. టీ, కాఫీ, స్వీట్స్ చేసేటప్పుడు బెల్లం వాడుతున్నారు. బెల్లంతో చేసిన వంటకాల వల్ల ఆరోగ్యంగా ఉంటారని చక్కెరను తక్కువగా వాడుతున్నారు. పంచదార లేని ఇళ్లు ఉంటుందో ఏమో కానీ ఉప్పు లేని ఇళ్లు అయితే ఉండదు. వంటింట్లో ఉప్పు అనేది తప్పనిసరి. అది లేకపోతే వంటల్లో రుచి ఉండదు. ఉప్పు లేకపోతే అసలు వంటలు కూడా చేయాల్సిన అవసరం లేదేమో. అయితే మనం రోజూ వాడే ఉప్పు, చక్కెరలో మైక్రోప్లాస్టిక్స్ ఉన్నాయని తాజాగా ఓ అధ్యయనంలో తేలింది. నిత్యం వాడే ఉప్పు, చక్కెరలో ఇవి ఉండటం అందరిని షాక్‌కు గురిచేసింది. మనిషి జీవితంలో ఫుడ్ చాలా ఇంపార్ట్‌టెంట్. అలాంటిది అన్ని వంటల్లో ఉపయోగించే ఉప్పు, రిఫ్రెష్ కోసం రోజూ తాగే టీ, కాఫీ, జ్యూస్‌లో వాడే పంచదారలో ఈ మైక్రో ప్లాస్టిక్స్ ఉండటంతో అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. పర్యావరణ పరిశోధన సంస్థ టాక్సిక్స్ లింక్ నిర్వహించిన అధ్యయనంలో ఉప్పు, చక్కెరలో మైక్రోప్లాస్టిక్‌లు ఉన్నట్లు తెలిసింది. ఢిల్లీకి చెందిన ఈ సంస్థ.. అధ్యయనంలో భాగంగా 10 రకాల ఉప్పులు, 5 రకాల చక్కెరలను సేకరించింది. రాక్ సాల్ట్, సీ సాల్ట్, టేబుల్ సాల్ట్ ఇలా అన్నింట్లో సన్నని దారాలు, గుండ్రంగా, థిన్ షీట్స్‌లో ఉన్న మైక్రోప్లాస్టిక్‌లు ఉన్నట్లు గుర్తించారు. వీటి పరిమాణం 0.1 మిమీ నుంచి 0.5 మిమీ వరకు ఉంటుందని అధ్యయనం తెలిపింది. అయితే ఈక్రమంలో చూస్తే కేజీ ఉప్పులో దాదాపుగా 6.71 నుంచి 89.15 గ్రాముల వరకు మైక్రోప్లాస్టిక్‌లు ఉన్నట్లు టక్సిక్స్ సంస్థ గుర్తించింది. ఆర్గానిక్ రాక్ సాల్ట్‌లో కిలోగ్రాముకు 6.70 ముక్కలు అత్యల్పంగా, అయోడైజ్డ్ సాల్ట్‌లో అత్యధికంగా కిలోగ్రాముకు 89.15 ముక్కలు ఉన్నట్లు తేలింది. ఉప్పు, చక్కెరలో ఉండే మైక్రోప్లాస్టిక్‌ల వల్ల కేవలం ఆరోగ్యం మాత్రమే కాదు. పర్యావరణం కూడా కలుషితమవుతుంది. చిన్ని ప్లాస్టిక్ మనం తినే ఫుడ్ ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయి. వీటివల్ల ఊపిరితిత్తులు, గుండె సమస్యలు వస్తాయి. అలాగే తల్లిపాలు, పుట్టబోయే పిల్లలతో పాటు మానవ అవయవాలపై కూడా ప్రభావం చూపిస్తుందట. అలాగే క్యాన్సర్‌కు కూడా దారితీస్తుంది. అయితే ఏ ఏ బ్రాండ్ల ఉప్పులో ఎన్ని గ్రాములు మైక్రోప్లాస్టిక్‌లు ఉన్నాయనే విషయాన్ని వెల్లడించలేదు. ఒక్కో బ్రాండ్ ఉప్పు పరిమాణం ఒక్కోలా ఉంటుంది. అయితే సగటున ప్రతి భారతీయుడు రోజూ 10.98 గ్రాముల ఉప్పు, 10 స్పూన్ల చక్కెరను వినియోగిస్తున్నారని తాజా అధ్యయనంలో తేలింది.

# ఎండ సైతం లెక్కచేయకుండా

## రాజన్న ఆలయంలో డ్యూటీ నిర్వహిస్తున్న హెూంగార్డ్స్




**వేములవాడ ఆగస్టు 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన రాజరాజేశ్వర స్వామి ఆలయం నుండి బయటకు వచ్చే దారిలో డ్యూటీ నిర్వహిస్తున్న హెూంగార్డ్స్ ఎండలతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజన్న ఆలయంలో అధికారులు వారి విధి నిర్వహణలో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఆలయానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అధికారులు వారి విధులను నిర్వహిస్తుంటారు. ఇలాంటి సమయంలో ఎండను సైతం లెక్కచేయకుండా వారి విధి నిర్వహణలో ఉండటం పలువురి భక్తుల కంట పడటంతో దీనిపై ఆలయ అధికారులు స్పందించి ఏదైనా ఒకటి పరిష్కారం ఏర్పాటు చేయాలని భక్తులు,ప్రజలు కోరుతున్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తుల పంపిణీ



**వేములవాడ ఆగస్టు 14 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, కమిషనర్ అన్వేష్, కౌన్సిలర్లతో కలిసి నూతన దుస్తులను పంపిణీ చేశారు. వేములవాడ మున్సిపల్ కు జాతీయస్థాయి అవార్డు అందుకోవడం వారి సేవలకు నిదర్శనం అన్నారు. కొవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి పనిచేసారని గుర్తు చేశారు. వారికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ముందుండి పనిచేస్తామని తెలిపారు.

## తెలంగాణలో రాజ్యసభ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ జారీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 14( మన వార్త ప్రతినిధి )** హైదరాబాద్: తెలంగాణలో రాజ్యసభ ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. బీఆర్ఎస్ సభ్యుడు కె.కేశవరావు రాజీనామాతో ఖాళీ ఏర్పడిన విషయం తెలిసిందే. నేటి నుంచి ఈ నెల 21 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఆగస్టు 27న పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నారు. ఒకవేళ ఎన్నిక అవసరమైతే.. సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్పు



**వేములవాడ, ఆగస్టు 14 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి,యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటనను దిగ్విజయంగా ముగించుకుని నేడు తెలంగాణకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్రె,మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## సైదాపూర్ మండలంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ



**సైదాపూర్ ఆగస్టు 14 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి )**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తీరంగా యాత్ర బుధవారం రోజు వె-సైదాపూర్ మండలం లో కార్యక్రమ నిర్వహణ కో ఆర్డినేటర్ నెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.మండలంలో నిర్వహించిన ఈ బైక్ ర్యాలీ పాత బస్టాండ్ నుండి మహాత్మ గాంధీ స్టాచ్ మీదుగా హనుమాన్ టెంపుల్ వరకు జాతీయ జెండాలతో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా శ్రినివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి పై జాతీయ జెండాను ఎగరవేసి మన దేశ భక్తి చాటాలని చెప్పారు . అందులో భాగంగానే జాతీయ బావజాల నినాదాలతో తిరంగా యాత్ర నిర్వహించామన్నారు . ఇంకా ఈ బైక్ ర్యాలీ లో బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి విరమళ్ళ రవీందర్ రెడ్డి, బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మచ్చబొల్లారం 133 డివిజన్‌లో 'హర్ ఘర్ తిరంగా'



**మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 మన వార్తా ప్రతినిధి అంతోని :**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు మచ్చబొల్లారం 133 డివిజన్‌లోని సాయి కేడ్స్ పాఠశాలలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని విద్యార్థులకు 350 జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పాల్గొన్నారు.సీనియర్ నాయకులుడి.వెంకటేష్.మల్లికార్జున్ గౌడ్ అజయ్ రెడ్డి, మల్లికార్జున్ యాదవ్ అనిల్ రాజ్, ప్రకాష్ చౌదరి.సుజాత.ప్రసన్న. గొల్ల ఆనంద్,అజిత్ సాయి.ప్రదీప్.రమేష్.జస్వంత్ యాదవ్.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి హాజరైన ప్రతిఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలుతెలిపారు. ప్రత్యేకంగా పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మల్లేష్. ప్రిన్సిపాల్ అనిత ఉపాధ్యాయులు అందరికి ఈ కార్యక్రమంలో మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.మా దేశభక్తిని ప్రదర్శించే ఈ ప్రయత్నం స్ఫూర్తిదాయకం మరియు ప్రతి భారతీయుడి గుండెల్లో జెండా గర్వంగా ఎగరాలని ఆకాంక్షిస్తున్నాము అని అన్నారు.

# వేములవాడ తెలంగాణ చౌకు వద్ద బిజెపి ఆధ్వర్యంలో సామూహిక గీతాలాపన



**-కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ**



**వేములవాడ ఆగస్టు 14 ( మన వార్తా ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** స్వాతంత్ర్య దినోత్సవం లో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ థిరంగా కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల కృషిని ,దేశ భక్తి ,దేశ సమక్యత ప్రజలలో పెంపొందించే విధంగా జరుగుతున్న కార్యక్రమాల్లో బుధవారం వేములవాడ పట్టణంలో తెలంగాణ చౌక్ లో సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు,పట్టణ ప్రముఖులు ప్రజలు బిజెపి జిల్ల అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ,డాక్టర్ రాధాకిషన్,జిల్ల ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, మోటూరి మధు,కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు , కోల కృష్ణ స్వామి,వివేక్ రెడ్డి,మైలరం శ్రీనివాస్,మమిండ్ల లక్మిరాజం, కొరేపు నరేష్,సత్యం,నేరెళ్ల సాయి కుమార్,అన్నం నర్సయ్య ,హరీష్, సగ్గు రాహుల్,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాష్ట్రంలో కొత్తగా 223 గ్రామపంచాయతీల

## ఏర్పాటుపై ప్రభుత్వ ఉత్తర్వులు జారీ...




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 14 (మన వార్త ప్రతినిధి )**హైదరాబాద్, రాష్ట్రంలో కొత్తగా 223 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్తగా 223 గ్రామ పంచాయతీలను చేయాలని ప్రతిపాదిస్తూ అసెంబ్లీ, మండలి బిల్లును ఆమోదించాయి.ఆ బిల్లును అప్పటి గవర్నర్ తమిళిసై పెండింగ్‌లో పెట్టారు. గత గవర్నర్ ఆమోదం తెలపడంతో కొత్త పంచాయతీలపై ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పంచాయతీల ప్రకారం జీపీల్లో ఎన్నికలు జరగనున్నాయి. కొత్త పంచాయతీల సమాచారాన్ని పంచాయతిరాజ్ శాఖ అధికారులు జిల్లాలకు చేరవేశారు.ఇప్పటి వరకు 12,769 గ్రామ పంచాయతీలుండగా కొత్తగా 223 పంచాయతీలను ఏర్పాటు చేశారు. మొత్తంగా 12,992 పంచాయతీలకు చేరాయి. వీటిలో ములుగు జిల్లా కేంద్రాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు

# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి

## తనిఖీలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...



**-ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సేవల తీరుపై ఆరా తీసిన జిల్లా కలెక్టర్...**

**వేములవాడ, ఆగస్టు 14 (మన వార్త ప్రతినిధి నందు రావు):**ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయి, డాక్టర్లు, సిబ్బంది వైద్యం బాగానే చేస్తున్నారా, అంటూ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వయంగా వైద్య చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవల తీరుపై ఆరా తీశారు. బుధవారం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రి లోని అన్ని విభాగాలను, రోగులకు సేవలు అందిస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగాలను, ల్యాబ్, ఐపి వార్డు, ఫార్మసీ, పిడియాట్రిక్ వార్డు, ఐసీయూ, ఎం.ఐ.సీ.యూ. విభాగాలను పరిశీలించి, ప్రతి రోజూ ఎంత మంది పేషెంట్లు వస్తున్నారు? ఎంత మంది జ్వరంతో వస్తున్నారు? ఎంత మందికి పరీక్షలు చేస్తున్నారు? అనే వివరాలను ఆసుపత్రి పర్యవేక్షకులు డా.పెంచలయ్య ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఐపి వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి ఆసుపత్రిలో సేవలు ఎలా ఉన్నాయి అనే వివరాలను ఆరా తీశారు. ఎక్కడి నుంచి వచ్చారు? ఆసుపత్రికి వచ్చిన ఎన్ని రోజులు అవుతుంది అని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. విష జ్వరాలు, డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ల్యాబ్, కంటి పరీక్షలు, దంత వైద్య, డీ.ఈ.ఐ.సీ విభాగాలను తనిఖీ చేశారు. ఉత్తమ వైద్య సేవలను అందించాలని కలెక్టర్ కోరారు,తనిఖీలో జిల్లా వైద్యాధికారి డా.వసంతరావు, పర్యవేక్షకులు డా.పెంచలయ్య, ఆర్ఎంఓ డా. సంతోష్ చారీ, డా.దీప్తి, డా.అనిల్, తదితరులు ఉన్నారు.

# ఘట్ కేసర్ లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



- **ప్రతి ఒక్కరూ ఈ పండగలో ఉత్సాహంగా పాల్గొనాలి...**
- **జాతీయ సమైక్యతను కాపాడటం మనందరి బాధ్యత...**
- **ఊరు వాడ ఉప్పొంగేలా దేశభక్తి భావం...**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి ఆగస్టు 15, (మనవార్త)**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ లో భారతీయ జనతా పార్టీ, భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర యువమోర్చా ప్రధాన కార్యదర్శి పవన్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షులు హనుమాన్ తో కలిసి పాల్గొని వీధి వీధి తిరుగుతూ దేశభక్తి భావాన్ని ప్రజల్లో నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర్య పండుగ సందర్భంగా ప్రతి భారతీయులు తమ ఇళ్లపై జాతీయ పతాకాన్ని ఎగరవేశారని,రేపటి స్వాతంత్ర్య దినోత్సవం వరకు ఈ స్ఫూర్తిని కొనసాగించడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఆయన సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థిని విద్యార్థులు తిరంగా ర్యాలీలు నిర్వహించి ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాలన్నారు. దేశ సమైక్యతను కాపాడుకునే ఈ ఉత్సవంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువమోర్చా ఉపాధ్యక్షులు చిత్రంజన్ రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షులు చేత్రంజన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు పవన్ రెడ్డి, కార్యదర్శి నరేందర్ రెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ యువమోర్చా అధ్యక్షులు విక్రాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం ...




**సైదాపూర్ ఆగష్టు 14 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
సైదాపూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవ పథకం మరియు రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రం మొబైల్ ఆరోగ్య బృందం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి , ఔషద మాత్రలు పంపిణి చేసారు . కాలానుగుణంగా వచ్చే వ్యాధుల గురించి అవగాహనా కల్పించారు . ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులను స్థానిక ప్రభుత్వ దవాఖాన మరియు జిల్లా ప్రధాన ప్రభుత్వ దవాఖాన కి వెళ్లాలని సూచించారు .తర్వాత జరిగిన కార్యక్రమంలో కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకుడు శశిధర్ శర్మ తన సొంత డబ్బులతో కళాశాల విద్యార్థులకు ఉచితంగా పుస్తక సామాగ్రిని మరియు కళాశాల గుర్తింపు కార్డులను పంపిణి చేసారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన ఆధ్యాపకులు మహేందర్ కుమార్ ,జాతీయ సేవా పథకం అధికారి రాజశేఖర్ ,అధ్యాపకులు శశిధర్ శర్మ మహేందర్రావు ,రాజు ,రవి ,భాస్కర్ కృష్ణప్రసాద్, రాజశేఖర్ వినయ్ , సుజాత, మరియు రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రం వైద్య బృందం పాల్గొన్నారు .

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ...



**హన్మకొండ ఆగస్టు 14 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ):** హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గారిని బుధవారం రోజు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యగారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కు ఎంపీ డా. కడియం కావ్య పూల మొక్కను అందజేసారు. హనుమకొండ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు మరియు కేంద్రం నుండి రావాల్సిన నిధులతో పాటు జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కలెక్టర్ తో ఎంపీ చర్చించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..



**(మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 14 మనవార్త ప్రతినిధి)** అంతోని :మల్కాజిగిరి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిది నుండి వైద్యపరమైన ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కులను అందజేయడం జరిగింది. లబ్ధిదారుల అల్వాల్ డివిజన్ కు చెందిన శ్రీధర్ 60,000, చందారాణి10,500, రజనీకాంత్55,500, నిఖిత14,000,చంద్రకళ 60,000,ఆనంద్ రావు 60,000వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన క్రిష్ణా రెడ్డి 15000,మచ్చ బొల్లారం డివిజన్ కు చెందిన విక్రమ్ 45,000,వెంకటాపురం డివిజన్ కు చెందిన విజయ33, 000 లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారితో కలిసి ఎర్రకుంట చెరువును పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**–కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్..**

**ఆగస్టు 14(మన వార్త)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి లోని ఎర్రకుంట చెరువును హైడ్రా కమిషనర్ శ్రీ రంగనాథ్ గారు, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ గారు పరిశీలించారు. అనంతరం బాచుపల్లి స్ప్రింగ్ వాలి కాలనీలో పర్యటించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ గారు హైడ్రా కమిషనర్ శ్రీ రంగనాథ్ గారిని కోరారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా కాంగ్రెస్ శ్రేణులు దృష్టి సారించాలని, ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విదంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వ్యవహరించకూడదని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అన్నారు.

## జనరల్ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి



**గజ్వేల్ ,ఆగస్టు 14(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన భవాని స్కిన్ అండ్ జనరల్ హాస్పిటల్ ను బుధవారం ఎమ్మెల్సీ యాదవ రెడ్డి మున్సిపల్ చైర్మన్ రాజమౌళి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ దినదిన అభివృద్ధి చెందుతుందని వ్యాపారానికి అనుకూల ప్రాంతం గజ్వేల్ అని హైదరాబాద్ కు దీటుగా హాస్పిటల్స్ ఇక్కడ నెలకొల్పడం శుభసూచకమని డాక్టర్ల బృందానికి అభినందనలు తెలిపి నాణ్యమైన సేవలు అందించి మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు అనంతరం డాక్టర్ సుదర్శన్, ఉలోపి,డాక్టర్ సునీత్ కుమార్ సమీక్ష మాట్లాడుతూ అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందంతో మొట్టమొదటిగా భవాని స్కిన్ అండ్ జనరల్ హాస్పిటల్ లో టుడికో ఇన్ టి యం టి అందుబాటులో ఉన్నదని గజ్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఐఎంఏ చైర్మన్ డాక్టర్ లింగం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కియుద్దిన్, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కౌన్సిలర్ అర్చన శివకుమార్, ఎండి ,హైమద్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గా రమేష్..



**జమ్మికుంట, ఆగస్టు 14( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ రమేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. హనుమకొండ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న రమేష్ బదిలీపై జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా బుధవారం బాధ్యతలు చేపట్టారు. కళాశాల అధ్యాపక బృందం,సిబ్బంది నూతన ప్రిన్సిపాల్ కు ఘన స్వాగతం పలికి పుష్పా గుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమములో అధ్యాపకులు రాజేందరం,ఓదెలు కుమార్,శ్యామల, మాధవి,ఉషాకిరణ్,గణేష్, రవి,శ్రీనివాస రెడ్డి,రవీందర్, శుస్మ,రవిప్రకాష్,ప్రశాంత్,రమేష్, అరుణ్ రాజ్, అనుషా,సాయి సిబ్బంది పాల్గొన్నారు.

## టి ఆర్ హెచ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఇండియా నూతన కంపెనీ ప్రారంభోత్సవంలో

### ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు...



**–నూతన కంపెనీ ముఖ్య అతిథిగాఈటెల రాజేందర్..**

**కుత్బుల్లాపూర్ ఆగస్టు 14 మన వార్త ప్రతినిధి అంతోని:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్లోని మెట్కనిగూడ గ్రామ సమీపంలో ప్రొప్రైటర్ శ్రీకాంత్ టి ఆర్ హెచ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఇండియా నూతన కంపెనీ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ .మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి.ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి.జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జే కే శేఖర్ యాదవ్.125 గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరవడం జరిగింది.ఈటల రాజేందర్ మాట్లాడుతూ మీరు ఇలాంటి ఎనో కంపెనీలు పెట్టి ప్రజలకు ఉపాధి కల్పించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత,128 డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్ , జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్ ,మాణిక్ బంధుమిత్రులు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## శాత్రాజ్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ప్యూరిఫైర్ ఏర్పాటు..



**వేములవాడ, ఆగస్టు 14 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ మున్సిపల్ విలీన గ్రామమైన శాత్రాజ్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మి నారాయణ 25వేల రూపాయల విలువ చేసే వాటర్ ప్యూరీఫైర్ ను తన సొంత డబ్బులతో ఏర్పాటు చేయించాడు. ఈ ప్యూరిఫైర్ ను బుధవారం డిసిసి ఉపాధ్యక్షులు సంగ స్వామి యాదవ్, బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు సలీం చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అందించాలనే ఉద్దేశ్యంతో పాఠశాలలో వాటర్ ప్యూరీఫైర్ ను ఏర్పాటు చేయడం చాలా గొప్ప విషయమని, దీనికి సహకరించిన లక్ష్మి నారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్, తిరుపతి, అంజయ్య, రాజేశం, రాజేందర్ లతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన జ్యోతి, రాజయ్య, కిరణ్ కుమార్, సదయ్య, సత్య నారాయణ, మల్లేశం, మురళీకృష్ణ, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి అండగా ఉంటా..



**వీణవంక, ఆగస్టు 14 ( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురైన వారికి అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని మామిడాలపల్లి, ఇప్పలపల్లి, చల్లూర్, కల్ నర్సింగాపూర్, వల్బాపూర్, కనగర్తి, బేతిగల్, కిష్టంపేట లక్ష్మక్కపల్లి గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడారు. వివిధ కారణాలు వల్ల అనారోగ్యంతో చికిత్స పొందిన బాదిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా కొంత భరోసాగా ఉంటుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికి ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రులతో సంబంధం లేకుండా ఎక్కడైనా సరే పూర్తిస్థాయిలో ఉచిత వైద్యాన్ని అందిస్తే బాగుంటుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఎల్లప్పుడు ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఎమ్మెల్యే దంపతులు శాలిని కౌశిక్ రెడ్డిలు లు స్వయంగా గడపగడపకు తిరుగుతూ చెక్కుల పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్, ఎంపీపీ రేణుక, తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ లు ,మాజీ సర్పంచులు ఎంపీటీసీలతో పాటు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగుల విద్యార్థులకు అండగా ఉంటా...



**జమ్మికుంట, ఆగస్టు 14( మన వార్త ప్రతినిధి):**

అన్ని అవయవాలు సక్రమంగా ఉండి కూడా పిల్లలు అల్లరి చేస్తే మనం విసుక్కుంటామని,అలాంటిది దివ్యాంగులైన పిల్లలకు విద్య నేర్పడం,కోచింగ్ ఇవ్వడం అనేది మామూలు విషయం కాదని దాన్ని నిర్వహిస్తున్న,శిక్షణ ఇస్తున్న సిబ్బంది గొప్ప మనసు గల వారిని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.జమ్మికుంట పట్టణంలోని 8వ వార్డులో గల సాయి మానసిక దివ్యంగుల ప్రత్యేక పాఠశాలను ఆయన సందర్శించారు.పాఠశాలలో నూతనంగా నిర్మించినటువంటి వంటగదిని,పాఠశాలలో మరమ్మత్తు చేసిన ఇతర వాటిని ఆయన ప్రారంభించారు.అనంతరం విద్యార్థులు చేసినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.గురువారం ప్రణవ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కట్ చేయడం పట్ల ప్రణవ బాబు ఒకింత భావోద్వేగానికి లోనయ్యారు.ఇలాంటి పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి వారికి కావలసిన సహాయాన్ని అందేలా చూస్తానని తెలిపారు.అంతేకాకుండా ఇలాంటి పాఠశాలను నిర్వహిస్తున్నటువంటి బుచ్చి రాములు ఆ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ పాఠశాలకు ఉచితంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్న దాతను కొనియాడారు.

## రేషన్ బియ్యం పట్టివేత..




**జమ్మికుంట, ఆగస్టు 14( మన వార్త ప్రతినిధి):**

రేషన్ బియ్యాన్ని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామంలో బుదవారం ఉదయం కానిస్టేబుల్ షణ్ముఖరావు హోంగార్డు సతీష్ లు గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమాన స్పదంగా చింతల ప్రసాద్ గ్రామం సుల్తానాబాద్ గ్రామానికి చెందిన వ్యక్తితో ఆటో లో బియ్యం మూటలు వేసుకుని రావడం చూసి అతనిని ప్రశ్నించగా తాను గ్రామాలలో రేషన్ బియ్యం కొనుగోలు చేసి అట్టి బియ్యన్ని అవసరం ఉన్నవారికి ఎక్కువదరకు అమ్ముకొని జీవిస్తున్నాను అని తెలుపగా ఆటోతో సహా 16,25 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

# జమ్మికుంటలో బంద్ ప్రశాంతం..



**జమ్మికుంట, ఆగస్టు 14( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణం బంద్ పాటించిన వర్తక వ్యాపారస్తులు.బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా హిందూ ఐక్యవేదిక అధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో బంద్ నిర్వహించారు.జమ్మికుంట పట్టణంలోని కిరాణం వర్తక వ్యాపార సంస్థలు,పాఠశాలలు స్వచ్ఛందంగా బందు పాటించారు. భారత దేశ ప్రజలు ప్రజలు కులమతాలకు అతీతంగా వుండి దాడులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా చేరాలు...



**హసన్ పర్తి ఆగస్టు 14 (మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్ ):** హసన్ పర్తి పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ గతంలో సీఐ గా పని చేసిన సురేష్ బదిలీ కాగా ఆయన స్థానంలో చేరాలు పదవీ భాద్యతలు చేపట్టారు.

# సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## నేత్రదాత కీ.శే. రామీని తిరుపతమ్మ సంస్మరణ సభ



**పెద్దపెల్లి, ఆగష్టు14( మన వార్త ప్రతినిధి )**
పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట్ నివాసి అయిన నేత్రదాత కీ.శే. రామీని తిరుపతమ్మ సంస్మరణ సభను వారి స్వగృహంలో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి అధ్యక్షతన నిర్వహించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి భీష్మ చారి పాల్గొని, వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భర్త రాజవీరు,కుమారులు కోడండ్లు శ్రీనివాస్-మమత, శ్రీధర్ -సుమలత లకు, కూతురు అల్లుడు యాంసాని పద్మ-శ్రీనివాస్ లకు,జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో జమ్మికుంటలో ఎనిమిది మంది వైశ్యులు నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారని, ఇకముందు కూడా ఇదేవిధంగా మరణాంతరం, ఏది వీలైతే ఆ దానం చేసి అందరు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. చిదురాల శ్రీనివాస్ మాట్లాడుతూ నేత్రదాత కుటుంబ సభ్యులకు, సుదూర ప్రాంతం నుండి వచ్చిన సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రవణ్ కుమార్ కు,ఇతర బంధు మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ సభ్యులు, బచ్చు శివ కుమార్ చిదురాల శ్రీనివాస్, కొండ్ల నగేష్,యాంసాని సమ్మయ్య,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమరీ స్కూల్ కు ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ అందజేత..



**(గంభీరావుపేట్ ఆగస్టు14మన వార్త ప్రతినిధి)**
గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట ప్రైమరీ పాఠశాలకు సోమారపు మధు, కంటం రాజు మరియు అల్లాడి రాజు ముగ్గురు మిత్రులు కలిసి ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సోమారపు మధు మాట్లాడుతూ ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ విలువ సుమారు రూ. 15 వేలు ఉంటుందని,విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్న సదుద్దేశంతో ఈ ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ అందించినట్లు వారు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు జక్కుల యశు పాలు,అజయ్,సతీష్ కిరణ్, శిరిష, యూత్ సభ్యులు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో అత్యంత విలువైనది విద్య మాత్రమే...



**-నేను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్న...**
**-ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముందుకు వస్తున్న క్రెడాయి వారికీ, దాతలకు ప్రత్యేక అభినందనలు...**
**-బాసీత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో దుస్తుల పంపిణీలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**

**హనుమకొండ ఆగస్టు 14 (మానవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ):** ప్రపంచ ధనవంతులైన చదువుకున్న జ్ఞానీ ముందు చిన్నవారే,చదువుతో అన్ని రంగాల్లో రాణిచాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు సోమవారం హనుమకొండ 4వ డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీ బాసీత్ నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హనుమకొండ వాస్తవ్యులు పింగిలి రాణా ప్రతాప్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దుస్తువులు పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు దుస్తువులు పంపిణి చేశారు.స్థానిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి మొదటగా విద్యార్థులు తమ కరతాల ధ్వనుల నడుమ అపూర్వ స్వాగతం పలికారు, పుష్ప గుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ చదువు పై శ్రద్ధ వహించాలని,చదివి మంచి స్థాయి లో వుండాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# నేత్రదానంతో ఇద్దరికి చూపు..



**జమ్మికుంట, ఆగష్టు14( మన వార్త ప్రతినిధి )**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడానికి చెందిన కీ.శే.తాటికంటి భూమయ్య నేత్రదానంతో ఇద్దరికి చూపు దీనితో భూమయ్య చూపు సజీవం.అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు.నేత్రాలను సేకరించిన ఎల్వీపీ వరంగల్ టెక్నీషియన్ నరేందర్ కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలం ,మోతుకుల గూడెం నివాసి అయిన తాటికంటి భూమయ్య మృతిచెందడం జరిగింది.సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వీపీ టెక్నీషియన్ నరేందర్ సహకారంతో కార్నియాలు సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీపీ ఐ బ్యాంక్ పంపడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి , కుమారుడు కోడలు తాటికంటి అశోక్ -శ్యామల లకు, కూతుర్లు అల్లుండ్లు,నాంపెల్లి రమ-సుమన్,ఇజ్జగిరి శిరీష-అనీల్ లకు , సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు,తాటికంటి మల్లేశం ,ఇజ్జగిరి సాంబయ్య-కనకయ్య లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు , జిల్లా అధ్యక్షుడు నరహరి,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి నలుగురు డాక్టర్ల నియామకం..

-ప్రణవ్ కోరిక మేరకు నలుగురు డాక్టర్లను నియమంచిన జిల్లా కలెక్టర్...
-ఏరియా ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రణవ్...




**హుజురాబాద్, ఆగష్టు14( మన వార్త ప్రతినిధి )**హుజురాబాద్ ఏరియా హాస్పిటల్ లో వైద్యులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్ త్వరితగతిన వైద్యులను నియమించాలని జిల్లా కలెక్టర్ ను కోరగా స్పందించిన కలెక్టర్ ఏరియా హాస్పిటల్ కు నలుగురు వైద్యులు నియమిస్తున్నట్లు ఉత్తర్వులు వెలువడించారు.హుజురాబాద్,జమ్మికుంట ఆసుపత్రులకు 15 లక్షల రూపాయలను వాటి అభివృద్ధి కొరకు కేటాయించేలా కృషి చేశారు.ఆసుపత్రులకు నిత్యం అనేకమంది రోగులు వస్తుంటారు,వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, రాబోయే కాలంలో హుజురాబాద్ లో ఉన్న అన్ని ఆసుపత్రులకు సిబ్బంది నియమించేలా,వాటిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే విధంగా మరింత కృషి చేస్తానని తెలిపారు.

# నేను ఉన్నది తెలంగాణలో కానీ నేను పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా..




**పటాన్ చెరువు ఆగష్టు 14 (మన వార్త ప్రతినిధి):** తెలంగాణలో ఎక్కడ చూసినా పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా అంటూ కార్లు బైకులు దర్శనమిస్తున్నాయి, నెంబర్ ప్లేటుపై మరియు కారు అద్దాల పైన ఆ విధంగా రాసుకోవద్దంటూ కొన్ని వేదికలపై నుండి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి సినీ హీరో పవన్ కళ్యాణ్ కొన్నిసార్లు చెప్పడం జరిగింది కానీ అభిమానులు వాళ్ల అభిమానానికి అంతు లేదని తెలియజేస్తూ తెలంగాణ జిల్లాలలో కూడా పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా అంటూ నెంబర్ ప్లేట్ పై వేసుకోవడం ఈ రోజుల్లో పరిపాటిగా మారింది పవన్ ఒక వ్యక్తి కాదని మహాశక్తి అని పవన్ కళ్యాణ్ లాంటి నాయకుడు తెలంగాణకు సీఎం కావాలని అతని అభిమానులు వాళ్ళ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ఐక్యరాజ్యసమితిలో భారత రాయబారిగా తెలుగు వ్యక్తి...




తెలుగు వ్యక్తి, ఐఎఫ్ఎస్ అధికారి పర్వతనేని హరీష్ న్యూయార్క్‌లోని ఐక్యరాజ్యసమితిలో భారత తదుపరి రాయబారి/శాశ్వత ప్రతినిధి గా నియమితులయ్యారు. ఈ మేరకు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం (ఆగస్టు 14) ప్రకటనలో తెలిపింది.ప్రస్తుతం ఈయన జర్మనీలో భారత రాయబారిగా పనిచేస్తున్నారు. ఈ ఏడాది జూన్ 1న పదవీ విరమణ చేసిన రుచిరా కాంబోజ్ స్థానంలో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.కాగా, అంతకుముందు ఐరాసలో భారత రాయబారిగా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా సీనియర్ దౌత్యవేత్త రుచిరా కాంబోజ్ చరిత్ర సృష్టించారు. ఈమె 1987 సివిల్ సర్వీసెస్ బ్యాచ్ టాపర్. కాంబోజ్ యునైటెడ్ నేషన్స్‌లో భారతదేశ విజయాలను ప్రపంచ దేశాలకు తెలియజేయడమే కాదు.. చైనా, పాకిస్థాన్ వంటి దేశాల కుటిల రాజకీయాలను ధైర్యంగా తిప్పికొట్టారు.